WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

తెలుగు దిన పత్రిక

NETI DARSHINI TV TELANGANA

రంగారెడ్డి, నల్గొండ సంపుటి : 01 సంచిక : 03 ఆదివారం 17 - 11 - 2024 ఎడిటర్ : కట్ట సత్యనారాయణ పేజీలు : 4 వెల : 3

# పేదల ఇళ్లను కూల్చనివ్వం

- మూసీ సుందరీకరణ ఉద్దేశ్యం ఏమిటి..?
- బస్తీకే నివాసాన్ని మార్చుకుంటా..
- సుందరీకరణ పేరిట రియల్ వ్యాపారం
- సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం..
- మూసీ పరీవాహకంలో బీజేపీ నాయకుల బస్తీ నిద్ర



నేటి దర్శిని, హైదరాబాద్ : అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టును విమర్శించే నేతలు దమ్ముంటే ఒక రోజు పరీవాహక బస్తీలో ఉండాలని.. అలా చేయగలిగితే తాను ప్రాజెక్టును విరమించుకుంటానని " అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టును విమర్శించే నేతలు దమ్ముంటే ఒక రోజు పరీవాహక బస్తీలో ఉండాలని.. అలా చేయగలిగితే తాను ప్రాజెక్టును విరమించుకుంటానని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మూసీ పరీవాక ప్రాంతాల్లో బీజేపీ నేతలు శనివారం రాత్రి బస్తీ నిద్ర చేశారు. గోల్నాక డివిజన్‌లోని తులసీరాంనగర్(లంక) బస్తీలో కిషన్‌రెడ్డి, మూసారంబాగ్‌లో ఎంపీ లక్ష్మణ్, చైతన్యపురిలో ఎంపీ ఈటల రాజేందర్ బస చేశారు. తులసీరాంనగర్ బస్తీలో శనివారం సాయంత్రం కిషన్‌రెడ్డి పర్యటించారు. రచ్చబండ నిర్వహించి స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.



మూసీ సుందరీకరణ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తెరలేపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రకటనలతో ప్రజలు భయపడుతున్నారని, ఎప్పుడు బుల్డోజర్ వచ్చి వారి ఇళ్లను కూలగొడుతుందోనని భయాందోళనలో ఉన్నారని చెప్పారు. పేద ప్రజలు కష్టపడి ఇళ్లు కట్టుకుని 40 ఏళ్లుగా నివాసం ఉంటున్నారని, ప్రభుత్వం వారి ఇళ్లను కూల్చి వేస్తామంటే తాము అడ్డుకుంటామని తెలిపారు. "మూసీ సుందరీకరణ ఉద్దేశ్యం ఏమిటి..? ప్రాజెక్టు ఎలా ఉండబోతోంది..? నిధులు ఎక్కడ నుండి తీసుకొస్తున్నారు..? పేదల ఇళ్లను కూల్చి రూ.లక్షా యాభై వేల కోట్లతో సుందరీకరణ అవసరమా..?" అని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్, విధివిధానాలు లేవని.. అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయడం లేదనడం సరికాదని అన్నారు. మూసీ పునరుద్ధరణకు బీజేపీ వ్యతిరేకం కాదన్నారు. నదిని ప్రస్తుతం ఉన్న విధంగానే ఉంచి.. రిటైనింగ్ గోడలు కట్టి పనులు చేసుకోవాలని కిషన్‌రెడ్డి

2

## సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం



నేటి దర్శిని, లక్నో: హైవేపై కలకలం చెలరేగింది. రోడ్డు పక్కన రెడ్ సూట్‌కేస్ కనిపించింది. తెరిచి చూసిన కొందరు అందులో మహిళ మృతదేహం ఉండటం చూసి షాక్ అయ్యారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు.

2

## అమెరికా అధ్యక్షుడిలా మన ప్రధానికీ మతి పోయిందేమో




నేటి దర్శిని, న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాదిరిగానే ప్రధాని నరేంద్రమోదీకి జ్ఞాపకశక్తి లాస్ అయిందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మధ్య మేం ఏది మాట్లాడితే మోదీ కూడా అదే

2

## పోలీసుల విచారణకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే



నేటి దర్శిని, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పోలీసులు విచారించారు. ఈ కేసులో జూబ్లీహిల్స్ ఏసీపీ ఎదుట జైపాల్ యాదవ్ శనివారం ఉదయం విచారణకు హాజరయ్యారు. జైపాల్ యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది. విచారణ అనంతరం జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తిరుపతన్నకు తాను ఇచ్చిన రెండు ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ అయ్యాయని

2

## నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం



నేటి దర్శిని, హైదరాబాద్ : తనను ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ చేస్తానంటూ విద్యార్థినిపై బెదిరింపులకు దిగాడు ఓ దుర్మార్గుడు. ప్రతి రోజూ బెదిరిస్తూ యువతి నుంచి పలుమార్లు డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశాడు. రోజూ ఆమె వెంట పడుతూ చదువుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. నాగార్జున సాగర్‌కు చెందిన చెరుకుపల్లి విజయ్ కుమార్ అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినికి పరిచయం అయ్యాడు. మొదట స్నేహితుడిగా ఉంటానని చెప్పి తర్వాత ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది.

2

## గీతా కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు



నేటి దర్శిని, సిద్ధిపేట జిల్లా: ప్రతి ఒక్కరూ 10 మొక్కలు ప్రభుత్వ స్థలాల్లో , కాల్వల్లో గట్లపైన తాటి, ఈత వనాలను నాటాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కల్లు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...తాటి చెట్టు నుంచి పడి గీతా కార్మికులు చనిపోతున్నారని ఈ కాటమయ్య కిట్, ప్రమాదం నుంచి ప్రాణాలు రక్షించడానికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2

## తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు



నేటి దర్శిని, హైదరాబాద్ : తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు డాక్టర్ గుమ్మడి వెన్నెలను నియమిస్తూ ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా

2

## కన్నుమూసిన నారా రామ్మూర్తి నాయుడు



నేటి దర్శిని, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, హీరో నారా రోహిత్ తండ్రి రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో

2

## మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో

### రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



నేటి దర్శిని, హైదరాబాద్ : మూసీ మే లూటో ఢిల్లీ మే బాటో అనే విధంగా ఉన్నది కాంగ్రెస్ నేతల తీరు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఉండాలంటే ఢిల్లీకి మూటలు పంపాలి.. అందుకే మూసీలో డబ్బులు లూటీ చేసి, బ్యాగులు ఢిల్లీకి పంపుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటింది. ఢిల్లీ వాళ్లకు కోపం వస్తే పదవి ఎప్పుడు ఊడుతుందో తెలియదు. రాహుల్ గాంధీకి డబ్బులు కావాలి. ప్రియాంక గాంధీ కూడా

2

# సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం

మొదటి పేజీ తరువాయి

దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం ఢిల్లీ-లక్నో హైవే పక్కన వదిలేసిన ఎర్రటి సూట్‌కేస్‌ను కొందరు గమనించారు. దానిని తెరిచి చూడగా అందులో కుక్కి ఉన్న మహిళ మృతదేహం కనిపించింది. దీంతో వారు షాక్ అయ్యారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మహిళ మృతదేహాన్ని సూట్‌కేస్ నుంచి బయటకు తీసి పరిశీలించారు. ఆమె శరీరంపై గాయాలున్నట్లు తెలిపారు. మహిళ వయస్సు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు చెప్పారు. ఆధారాల సేకరణ కోసం ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సూట్‌కేస్ ఎవరు వదిలేశారో అన్నది తెలుసుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

# మన ప్రధానికీ మతి పోయిందేమో

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతున్నారని, బహుశా ఆయనకు జ్ఞాపకశక్తి నశించి ఉంటుందని ఆయన అన్నారు. 'ఇటీవల ప్రధాని మోడీజీ స్పీచ్ విన్నట్టు నా చెల్లి నాతో చెప్పింది. ఈ మధ్యన మేమేం మాట్లాడినా ఆయనా అదే చెప్తున్నారని తెలిపింది. బహుశా ఆయనకు మెమరీ లాస్ అయిందేమో. జో బైడెన్ సైతం జెలెన్ స్కీ వస్తే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ వచ్చినట్టు చెప్పారు. ఆయనలాగే మన ప్రధానికి కూడా మతి పోయిందేమో' అని మహారాష్ట్ర సభలో రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.

# పోలీసుల విచారణకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉండడంతో ఇద్దరి నంబర్స్ ఇచ్చినట్లు చెప్పారు. ఆ రెండు కాంటాక్ట్‌లకు చెందిన వారు రాజకీయాలకు సంబంధం లేదన్నారు. "నాకు ఓ కుటుంబ వివాదం పరిష్కారం కోసం అడిషనల్ ఎస్పీ తిరుపతన్నను కలిశాను. తిరుపతన్న మా సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో కుటుంబ వివాదాన్ని ఇద్దరం పరిష్కరించాము. నేను ఇచ్చిన రెండు ఫోన్ నంబర్లు తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు వివరణ కోరారు. వారు కొన్ని ఆధారాలు ముందు పెట్టి విచారణ చేశారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను. ఎప్పుడు విచారణకు పిలిచినా నేను సహకరిస్తాను. ఈ ఇష్యూ పొలిటికల్‌కు సంబంధం లేదు" అని జైపాల్ యాదవ్ స్పష్టం చేశారు.

# నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం



మొదటి పేజీ తరువాయి

ఇద్దరూ సరదాగా కలిసి ఉన్న సమయంలో దిగిన ఫొటోలు, వీడియోలను అందరికీ చూపిస్తానంటూ బెదిరింపులకు దిగుతున్నాడని బోరున విలపించింది. ప్రేమ పేరుతో వెంట పడుతూ నవంబర్ 11న కాలేజీ నుంచి వస్తున్న సమయంలో బలవంతంగా నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడని తెలిపింది. అనంతరం తనపై అత్యాచారం చేశాడని విద్యార్థిని కన్నీటి పర్యంతం అయ్యింది. కొంతకాలంగా తన తల్లిదండ్రులకు సైతం ఫోన్లు చేస్తూ చంపేస్తానని బెదిస్తున్నాడని నర్సింగ్ విద్యార్థిని చెప్పింది. బంధువులకు సైతం కాల్స్ చేస్తూ తనను చంపేస్తానని వారినీ బెదిరిస్తున్నాడని ఆరోపించింది. ప్రతి రోజూ కాలేజీ నుంచి వస్తున్న సమయంలో వెంట పడుతూ కొడుతున్నాడని తెలిపింది. శుక్రవారం సాయంత్రం కూడా నేరుగా తన ఇంటి కొచ్చి మరీ తల్లిదండ్రులపై దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. విజయ్ కుమార్ నుంచి తనకు, కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ హయత్ నగర్ పోలీసులను యువతి ఆశ్రయించింది. అతను మరికొంత మంది అమ్మాయిలను సైతం ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విద్యార్థిని ఆరోపించింది. ఇదే విషయమై నాగార్జునసాగర్‌లో గతంలో ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదు అయ్యిందని బాధితురాలు వెల్లడించింది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హయత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గీతా కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి

దృష్టికి తీసుకుపోయామని చెప్పారు. స్వయంగా సీఎం రేవంత్ అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ఎలా పని చేస్తుందో ముఖ్యమంత్రి వివరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వంతో పాటు శాసనసభ్యుల నిధులు, పార్లమెంటు సభ్యుల నిధులు కూడా వెచ్చించి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. వృత్తిలో ఉన్న వారికి రక్షించుకోవడంతో పాటు భవిష్యత్‌లో పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారు ఉన్నత శిఖరాలు పొందేలా కష్టపడాలని సూచించారు.

# తెలంగాణ సాంస్కృతిక ౦ సారథి చైర్‌పర్సన్‌గా గద్దర్ కూతురు



మొదటి పేజీ తరువాయి

విస్తృతంగా ప్రచారం చేసేందుకు డాక్టర్ వెన్నెలను ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు ప్రిన్సిపల్‌సెక్రటరి వెల్లడించారు. ప్రభుత్వ కార్యకలాపాలపై ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గతంలో తెలంగాణ సాంస్కృతిక సారథిగా రసమయి బాలకిషన్ పనిచేశారు.

# కన్నుమూసిన నారా రామ్మూర్తి నాయుడు

మొదటి పేజీ తరువాయి



చేరారు. శనివారం మధ్యాహ్నం సమయంలో గుండెపోటుతో రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. సోదరుడి మరణ వార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకుని హుటాహుటిన హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. మంత్రి నారా లోకేష్ కూడా అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చారు. రామ్మూర్తి నాయుడు చికిత్స పొందుతున్న ఏఐజీ ఆస్పత్రికి చేరుకున్నారు. నారా, నందమూరి కుటుంబ సభ్యులు అంతా ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్నుమూశారనే వార్త తెలుసుకున్న నారా, నందమూరి కుటుంబ సభ్యులు అంతా ఆస్పత్రికి చేరుకున్నారు. రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు ఆదివారం నాడు ఆయన స్వగ్రామమైన నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. రామ్మూర్తి నాయుడు మృతిపై సినీ, రాజకీయ నాయకులంతా నివాళులు అర్పిస్తున్నారు.

# మూసీ మే లూటో.. ఢిల్లీ మే బాటో

మొదటి పేజీ తరువాయి

ఉన్నారు. వాళ్లకు డబ్బులు పంచాల్సిందే. అందుకే మూటలు పంపే పనిలో ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో పదేళ్లలో భారీగా భూముల ధరలు పెరిగాయి. అప్పుడు మేము పారదర్శకంగా భూముల వేలం వేస్తే ఒక ఎకరాకు వందకోట్లు పోయింది. అప్పుడు కూడా అందులో స్కాం ఉందని రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశాడు. ఓఆర్ఆర్ లీజును ఒక సంస్థకు రూ. 7 వేల కోట్లకు ఇస్తే లక్ష కోట్లు వచ్చేదాన్ని రూ. 7 వేల కోట్లే ఇచ్చారన్నాడు. మరీ ఇప్పుడు మున్సిపల్ మినిస్టర్ నువ్వే కదా? ఆ టెండర్ రద్దు చేసి రూ. లక్ష కోట్లు తీసుకురా. నేను కోకాపేట భూముల్లో అవినీతి చేశానని అన్నావ్. విచారణ జరుపు. తప్పు చేస్తే శిక్ష వేయ్ అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# పేదల ఇళ్లను కూల్చనివ్వం

మొదటి పేజీ తరువాయి

సూచించారు.

– ఎన్ని బుల్డోజర్లు పంపుతావో పంపు: లక్ష్మణ్

'రేవంత్.. మూసీ సుందరీకరణ పేరుతో నిరుపేదల ఇళ్లను కూల్చేందుకు ఎన్ని బుల్డోజర్లు పంపుతావో పంపు. వాటికి అడ్డుగా నిలిచి అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉంటాం' అని ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మూసీ నిద్రలో భాగంగా మూసారంబాగ్ శాలివాహననగర్‌లో శనివారం రాత్రి ఆయన బస చేశారు. అంతకుముందు స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎవరూ అధైర్యపడొద్దని.. బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీ వాసులతో కలిసి లక్ష్మణ్ రాత్రి భోజనం చేశారు. మూసీ సుందరీకరణకు సంబంధించి ఇప్పటి వరకు డీపీఆర్ సిద్ధం కాలేదని.. అలాంటప్పుడు ఏ ?ధైర్యంతో ఇళ్లను కూల్చివేస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నిలదీశారు. చైతన్యపురి డివిజన్‌లోని ఫణిగిరి కాలనీలో ఆయన బస చేశారు. ఫణిగిరి కాలనీ, మారుతినగర్ ఫేజ్-1, ఫేజ్-2లను సందర్శించారు. రేవంత్ తుగ్లక్ పాలనతో మూసీ పరీవాహక ప్రాంత వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాడని మండిపడ్డారు. గోల్నాక డివిజన్‌లోని కమలానగర్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, అంబేద్కర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే రత్నం, శాస్త్రీనగర్‌లో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ బస్తీ నిద్ర చేశారు.

# పోసాని కృష్ణమురళీకి షాక్..!



నేటి దర్శిని,అమరావతి టాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు, వైఎస్సార్‌సీపీ నేత పోసాని కృష్ణ మురళీకి ఇబ్బందులు తప్పేలా లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల వరుసగా వైఎస్సార్‌సీపీకి చెందిన నేతలపై కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలోనే పోసాని కృష్ణ మురళీపై కేసులు నమోదైన విషయం విధితమే. తాజాగా కడప జిల్లా రిమ్స్ పోలీస్‌స్టేషన్‌లోనూ మరో కేసు నమోదైంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకట సుబ్బయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భాస్కర్ ఫిర్యాదు చేయగా.. ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిద్దరూ రాజంపేట పోలీస్‌స్టేషన్‌లోనూ కేసు పెట్టడం గమనార్హం. ఇప్పటికే పోసాని కృష్ణ మురళీపై 50కిపైగా కేసులు నమోదయ్యాయి. మరో వైపు తెలుగు యువత, ఎస్సీ సెల్ నేతలు పోసాని దిష్టిబొమ్మను దహనం చేశారు. త్వరలోనే నోటీసులు జారీ చేసి.. ఆయనను విచారిస్తామని పోలీసులు తెలిపారు. ఏపీలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్, జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్‌తో పాటు పలువురిని లక్ష్యంగా చేసుకొని పోసాని కృష్ణమురళి విమర్శలు గుప్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఓటమి పాలైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారం లోకి వచ్చింది. ఈ క్రమంలోనే గతంలో తీవ్ర స్థాయిలో విమర్శలు చేసిన నేతలను లక్ష్యంగా చేసుకొని ఫిర్యాదులు చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీ ఆరోపిస్తున్నారు. అయితే, ఇటీవల ఓ టీవీ లైవ్ షోలో పోసాని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని.. ఈయనపై చర్యలు తీసుకోవాలంటూ పలువురు నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోనసీమ, తూర్పుగోదావరి అనపర్తి, కర్నూలు టౌన్-3, ప్రకాశం జిల్లా కనిగిరి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరు, కావలి, పల్నాడు జిల్లా క్రోసూరు మాచర్ల రూరల్, వినుకొండ పట్టణం, సత్తెనపల్లి, నరసరావుపేట టౌన్, అనకాపల్లి జిల్లా మునగపాక, నర్సీపట్నం, వైఎస్సార్ జిల్లా మైదుకూరు పోలీసు స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే నటి శ్రీరెడ్డిపై సైతం కేసులు నమోదైన విషయం విధితమే. ఆ తర్వాత ఆమె తనను క్షమించాలంటూ లోకేశ్‌కి లేఖ రాశారు.

Neti dharshini2:Neti dharshini.qxd 11/17/2024 11:38 AM Page 1



WWW.NETIDARSHINI.COM
నేటి దర్శిని
తెలుగు దిన పత్రిక

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను సన్మానించిన కనకాల శివాజీ కురుమ



**ఎల్బీనగర్,నవంబర్16(నేటిదర్శిని):** ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసంలో కురుమల సాంప్రదాయ వస్త్రమైనటు వంటి కురుమ గొంగడితో హైదరాబాద్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ ఆయన నివాసంలో కుటుంబ సమేతంగా వెళ్లి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీని సన్మానించడం తనకెంతో సంతృప్తిని చ్చిందని హైదరాబాద్ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ కనకాల శివాజీ కురుమ పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, కురుమ కుల పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ఇచ్చిన హామీ సీఎం నిలబెట్టుకోవాలనీ డిమాండ్



**సూర్యాపేట,నవంబర్16(నేటిదర్శిని):** ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ కోరారు. రాష్ట్రంలో ఎస్సీలను ఏ, బీ, సీ, డీ వర్గాలుగా విభజించి సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కోదాడలో నియోజకవర్గ ఇంఛార్జి బనాల అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి మూడునెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం నిరాశజనకమని పేర్కొన్నారు.

## రామలింగేశ్వరస్వామి దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**యాదాద్రిభువనగిరి, నవంబర్16(నేటిదర్శిని):** కార్తీకమాస ఉత్సవాల సందర్భంగా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని అంజన్న గట్టు ఆలయంలో ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులతో కలిసి రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, శివపార్వతుల కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో ఆలయానికి వచ్చిన బీర్ల ఐలయ్యను స్థానికులు ఆత్మీయంగా ఆహ్వానించారు.కార్తీకమాసం శివభక్తులకు విశిష్టమైనదని, ఈ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. శివపార్వతుల కళ్యాణం చూసి ఆనందం పొందామని ఆయన అన్నారు.

# ఆసుపత్రిలో 9 నుంచి 4 వరకు వైద్యుల అందుబాటులో ఉండాలి: కలెక్టర్




**నల్గొండ,నవంబర్16(నేటి దర్శిని):**ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రభుత్వ వైద్యులు ఆసుపత్రిలో ఉండి తమ విధులు నిర్వర్తించాలి అని జిల్లా కలెక్టర్ ఇలాకా త్రిపాఠి స్పష్టం చేశారు. శనివారం డీఎంహెచ్ కార్యాలయంలో ఇమ్మ్యునైజేషన్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆమె ఈ సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది, ప్రజల ఆరోగ్యం కోసం పనిచేయడం గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిలో నిష్టతో సేవలందించాలని సూచించారు. ప్రభుత్వ నిర్దేశాలను పాటించకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనంతరం ఇమ్మ్యునైజేషన్‌పై అవగాహన పెంపొందించేందుకు వైద్యాధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, ఇతర ఆరోగ్య అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రుల పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవల ప్రాధాన్యతపై చర్చించారు. కలెక్టర్ సూచనలతో వైద్యులు తమ విధులకు మరింత కట్టుబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కార్తీకమాసంలో యాదాద్రి ఆలయానికి భక్తుల రద్దీ



**యాదాద్రిభువనగిరి, 16నవంబర్(నేటిదర్శిని):** పవిత్రమైన కార్తీకమాసంలో యాదాద్రి నరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. శనివారం ఉదయం నుంచే భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు చేసుకోవడానికి తరలివచ్చారు. వ్రత మండపాలు భక్తులతో నిండిపోయి, ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజామున పుణ్యస్నానాలు చేసి, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి, కార్తీక దీపాలను వెలిగించి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. ఇక శివాలయంలో పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో భక్తులు ఆధ్యాత్మిక వైభవాన్ని ఆస్వాదిస్తున్నారు. దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లతో రద్దీని సమర్థవంతంగా నిర్వహిస్తోంది. కార్తీకమాసం పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి ఆలయ దర్శనానికి భక్తుల ఉత్సాహం విపరీతంగా కనిపిస్తోంది.

## ధాన్యం తేమశాతం పై రైతులకు అవగాహన కల్పించండి ఎస్పీ సంప్రీత్ సింగ్



**సూర్యాపేట,16నవంబర్(నేటి దర్శిని):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తూ, రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ సూచించారు. శనివారం రూరల్ పరిధిలోని గాంధీనగర్ శివారులో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ధాన్యం తేమశాతం నిర్ణయానికి ఉపయోగించే పరికరాలను సమగ్రంగా ఉపయోగించాలన్నారు. తేమశాతం పరిశీలనకు సంబంధించిన ప్రక్రియను రైతులకు వివరించి, వారి ధాన్యం కొనుగోలులో స్పష్టత తీసుకురావాలని అధికారులకు సూచించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకొని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఎదుర్కొంటే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకతతో పాటు, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు రైతులు కూడా పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రాముఖ్యత, పారదర్శకత, రైతులకు సౌకర్యాల కల్పనపై ఎస్పీ ప్రత్యేకంగా దృష్టి పెట్టడం రైతులకు ఆహ్లాదకరంగా మారింది.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



1 జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని శనివారం స్థానిక జిల్లా ఆర్యవైశ్య సంఘ భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.జిల్లా అధ్యక్షుడిగా తేలుకుంట్ల చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించగా, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీ శెట్టి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అదనపు ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నాంపల్లి భాగ్య (అడ్వకేట్) బాధ్యతలు చేపట్టారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా గుండా నాగరాజు, మీడియా ఇన్చార్జిగా సోమచంద్రశేఖర్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ, “సంఘ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాము. యువత, మహిళల పాత్ర మరింత ముఖ్యమవుతుంది” అని చెప్పారు. నూతన కమిటీ సభ్యులు తమ బాధ్యతలను నిష్కర్షగా నిర్వహించడంపై నిశ్చయబద్ధత వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షుడు మరియు ఇతర సీనియర్ సభ్యులు నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు.

# బత్తుల వెంకట్రావమ్మ జ్ఞాపకార్థం గ్రంథాలయానికి స్టడీ ఛైర్స్ అందజేత



**మిర్యాలగూడ,నవంబర్16(నేటి దర్శిని):** మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాతృమూర్తి బత్తుల వెంకట్రావమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, ఆమె జ్ఞాపకార్థం స్థానిక గ్రంథాలయానికి స్టడీ ఛైర్స్ అందజేశారు. ఈ కార్యక్రమం బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. యువ నాయకులు బత్తుల సాయిప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఛైర్స్ అందజేయడం జరిగింది. గ్రంథాలయంలో చదువుకోడానికి వచ్చే విద్యార్థులు మరింత సౌకర్యవంతంగా తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు ఈ స్టడీ ఛైర్స్ ఎంతో సహాయపడతాయని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రగతికి సహకరించడమే తమ ప్రధాన లక్ష్యమని బత్తుల సాయిప్రసన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిర్యాలగూడ ప్రజలకు సేవ చేయడమే తన కుటుంబం లక్ష్యమని బత్తుల లక్ష్మారెడ్డి చెప్పారు. గ్రంథాలయం అభివృద్ధికి ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని బిఎల్ఆర్ బ్రదర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థులు అభినందన వ్యక్తం చేస్తూ, ఈ స్టడీ ఛైర్స్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

# నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కేశరాజుపల్లికి చెందిన ప్రణబ్



**నల్గొండ,నవంబర్16(నేటిదర్శిని):** పట్టణ పరిధి కేశరాజుపల్లికి చెందిన ప్రేమ్ సునీతల కుమారుడు ప్రణబ్ తన కృషి, పట్టుదలతో నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తన గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. 2019లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగంతో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ప్రణబ్, 2020లో ఫైర్మెన్‌గా ఉద్యోగం సాధించాడు. అలాగే, 2024లో నిర్వహించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ పరీక్షలో విజయవంతంగా అర్హత సాధించి ప్రస్తుతం ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఇటీవల గ్రూప్-4 పరీక్ష ఫలితాలు విడుదల కాగా, రెవెన్యూ శాఖలో ఉద్యోగం సాధించడం ద్వారా మరో విజయాన్ని నమోదు చేసుకున్నారు. ప్రణబ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో నిరంతరం కృషి చేశానని, తన విజయాల్లో కుటుంబం ప్రోత్సాహం కీలకమని తెలిపారు. రెవెన్యూ శాఖలో చేరి మరింత ఉన్నతంగా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ప్రణబ్ విజయాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని, అతని కృషి తలమానికమని గ్రామస్థులు, బంధువులు అభినందనలు తెలియజేశారు.

## నేడు చికెన్ ధరలు

**ఫామ్ ధర: 90 రిటైల్ ధర: 112**

**స్కిన్లెస్ ధర: 185 స్కిన్: 162**

Neti dharshini2:Neti dharshini.qxd 11/17/2024 11:38 AM Page 2



## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**గుర్రంపోడు,నవంబర్16(నేటి దర్శిని):** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కొండాపురం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై పసుపులేటి మధు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని తేనెపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కృష్ణయ్య (40) మతిస్థిమితం లేకుండా గ్రామాలలో తిరుగుతుంటాడు. కృష్ణయ్య అతని అన్న బుచ్చయ్య దగ్గర ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి కొండాపురం గ్రామంలో రోడ్డుపై తిరుగుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందా డు. మృతునికి వివాహం కాలేదు. మృతుని అన్న బొడ్డుపల్లి బుచ్చయ్య ఫిర్యాదు. మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## లగచర్లలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలి

లగచర్ల,నవంబర్16(నేటి దర్శిని): వికారాబాద్ జిల్లా అగచర్ల గ్రామంలో ఆంక్షలు ఎత్తివేసి, స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్ చేశారు. దుద్యాల్ మండలం లగచర్లలో శనివారం ఫార్మా బాధితులను పరామర్శించడానికి వెళ్లిన సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకులను గ్రామ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య బుస్స చంద్రయ్య అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు రమేష్ మాట్లాడారు. ఆ కలెక్టర్ తోపాటు ఇతర అధికారులపై జరిగిన దాడికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ఘటన జరిగిందన్నారు... ఒకవైపు కలెక్టరే దాడి జరగలేదని స్వయంగా సామాజిక బాధ్యతతో ప్రకటించినప్పటికీ.. ప్రభుత్వం, పోలీసులు దాడి



పేరుతో రైతులను, గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వక్తం చేశారు. లగచర్లలో ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారన్నారు. విద్యుత్, ఇంటర్నెట్ కట్ చేసి ప్రజలు జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. కనీసం జైలుకు వెళ్లిన బాధిత కుటుంబాలను పదామర్శించడానికి కూడా అనుమతి ఇవ్వకపోవడం దుర్మార్గం అన్నారు. దుర్మార్గం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు అగచర్ల రైతుల సమస్యను ముందు పెట్టి.. రాజకీయ కక్ష సాధింపులు చేసుకోవడం తగదన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్కు పిర్యాదు చేస్తామన్నారు. ఆరు నెలల నుంచి లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి పులిచర్లగుంట, రోటిబండ తండా రైతులు ఫార్మా రద్దు కోసం పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పి: ప్రజలకు వ్యతిరేకంగా బలవంతంగా రైతుల భూములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కొడంగల్ లో ఉన్న 1154 ఎకరాలు ప్రభుత్వ సీలింగ్ భూములను తీసుకొని అభివృద్ధి చేయాలని సూచించారు.. బేదపోతే భూములు కోల్పోతున్న రైతులను సంఘటితంచేసి ప్రజాస్వామ్యయుతంగా భవిష్యత్లో నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అనంతయ్య కిష్టప్ప, పాల్గొన్నారు. హెచ్చరించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం
## మోత్కూరు పోలీసుల హెచ్చరిక




**యాదాద్రిభువనగిరి,16నవంబర్( నేటిదర్శిని):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు బస్టాండ్లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ మోత్కూరు పోలీసులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జమీందార్ నర్సింహా మాట్లాడుతూ, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చిన సందేశాలు, లింకులు మరియు ఇమెయిల్స్ను ఓపెన్ చేయొద్దని హెచ్చరించారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్కు సమాచారం అందించాలని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే 100 నంబర్కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఆయన చట్టాన్ని గౌరవించడం ద్వారా మన నగదు, వ్యక్తిగత సమాచారం రక్షణకు అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామనర్సయ్య, కానిస్టేబుల్ హరీష్ పాల్గొన్నారు. వారు ప్రజలను మరింత అప్రమత్తం చేయడానికి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరాలను నివారించవచ్చని పోలీసులు నొక్కి చెప్పారు.

## నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలి

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**



**కీసర,నవంబర్16 (నేటి దర్శిని):** నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి పార్టీలకతీతంగా కృషి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సమావేశానికి ఈటల ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరం ఉన్న చోట అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో 20 వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు రూ.7 కోట్ల 8 లక్షలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ఇతరపనులకు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్,మున్సిపల్కమిషనర్ ఎస్.భాస్కరెడ్డి,వార్డు కౌన్సిలర్లు, వాటర్ బోర్డుమేనేజర్,విద్యుత్శాఖ సిబ్బంది,ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భువనగిరి బస్టాండ్లో మందుబాబు వీరంగం



**యాదాద్రిభువనగిరి,16నవంబర్ (నేటి దర్శిని):** భువనగిరి బస్టాండ్లో ఓ వ్యక్తి మందు మత్తులో వీరంగం సృష్టించాడు. బస్టాండ్ కంట్రోలర్పై అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా గల్లా పట్టుకొని చేయి చేసుకున్నాడు. ఘటనను గమనించిన ప్రయాణికులు అతన్ని కంట్రోల్ రూమ్లో నిర్బంధించి పోలీసులకు అప్పగించారు. ప్రయాణికులు ఈ సంఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ, భువనగిరి బస్టాండ్లో పోలీసుల నిఘా లేకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దొంగతనాలు, అసభ్య చేష్టలు ఎక్కువవుతున్నాయని, ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. సాధారణ ప్రజలు భయపడకుండా బస్టాండ్ ప్రాంతంలో పోలీసులు సకాలంలో స్పందించాలనీ, క్రమశిక్షణ కలిగిన వాతావరణం కల్పించాలనీ ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆరోగ్యకరమైన భారతదేశమే లక్ష్యం




▶▶ **సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి**

▶▶ **సబల మిల్లెట్స్ ఆవిష్కరణ**

బంజారాహిల్స్,నవంబర్16 ( నేటి దర్శిని): ఆరోగ్యకరమైన భారతదేశమే లక్ష్యమని సబల మిల్లెట్స్ డైరెక్టర్ సహరి చెరుకూరి తెలిపారు. రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు 88వ జయంతి సందర్భంగా రామోజీ గ్రూపు భారతదేశపు 'సూపర్ ఫుడ్' అయిన సబల మిల్లెట్స్ (తృణధాన్యాలు) ఆహార ఉత్పత్తులను ఆవిష్కరణలో వారు పాల్గొని మాట్లాడారు. తృణ దాన్యాల్లోని సంపూర్ణతను, ఆరోగ్యకరమైన జీవనా నికి హామీ ఇస్తుందని, సంప్రదాయ భారతీయ ఆహార పదార్థాలు, ఆధునిక వంటల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించటానికి విస్తతమైన పరిశోధనల ద్వారా రూపొందిం చిన సమతుల్య ఆహారం ఇదనీ మంచి రుచితో నాణ్యమైన పోషక పదార్థాలను ఆవిష్కరించాలనే మా దఢ సంకల్ప నిదర్శనమన్నారు. రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీ రావు జయంతి సందర్భంగా ఈ మిల్లెట్ శ్రేణి ఆహార ఉత్పత్తులను తీసుకురావడాన్ని ఎంతో గౌరవప్ర దమైన విషయంగా భావిస్తున్నామన్నారు. ఆహార వినియో గ విధానాలలో సానుకూల, క్రమబద్ధమైన మార్పును పెం పొందించేందుకు,సమతుల్య పోషణను ప్రోత్సహిం చేందుకు,స్థిరమైన భవిష్యత్తును సాధించేందుకు అంకిత మైన బ్రాండ్ "సబల" అన్నారు. పోషకాల విషయంలో రాజీపడకుండా ఆరోగ్యవంతమైన ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా రూపొందించిన మిల్లెట్స్ను తీసుకురా వడం, వినియోగదార్ల ఆరోగ్యం పట్ల రామోజీ గ్రూపునకు ఉన్న నిబద్ధతను సూచిస్తుందనీ రుచికరమైన, ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు అందించటానికి సబల మిల్లెట్స్ కట్టుబడి ఉందనీ మొదటి దశలో 45 రకాలైన ఆహార ఉత్పత్తులను తీసుకువస్తోందని తెలిపారు. ఇందులో వివిధ రాష్ట్రాలలో వినియోగించే కిచిడీ, మిల్లెట్ కుకీలు, హెల్త్ బార్స్, మంచ్, నూడుల్స్ ఉంటాయి. వీటితో మన దేశపు ఆహార పదార్థాల శ్రేణి మరింతగా విస్తరిస్తుందనీ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన అతిథులు సబల మిల్లెట్స్ ఉత్పత్తులను రుచి చూశారు. సబల మిల్లెట్స్ ప్రత్యేకతలను సహరి చెరుకూరి అతిథులకు వివరించారు. ఆ తర్వాత బ్రాండ్ లోగో, బ్రాండ్ ఫిల్మ్, ఈకామర్స్ వెబ్సైట్ www.sabalamillets.comను ఆవిష్కరించారు. తృణ ధాన్యాలతో లభించే ప్రయోజనాలు, రుచులు, చిట్కాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఒక డిజిటల్ ప్రచారాన్ని ఈ సందర్భంగా సబల మిల్లెట్స్ ప్రారంభిం చింది. సబల మిల్లెట్స్ ఉత్పత్తులన్నీ సంస్థ అధికత ఇ-కామర్స్ వెబ్సైట్ www.sabalamillets.com అందుబాటులో ఉన్నాయి. ఈ వెబ్సైట్ ద్వారా సబల మిల్లెట్స్ ఆహార పదార్థాలను వినియోగదారులు ఎంతో సులువుగా కొనుగోలు చేయవచ్చనీ వివరించారు.

## మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో
## సివిల్ సర్వీస్ పరీక్ష పై సదస్సు



**మేడ్చల్,నవంబర్16 (నేటి దర్శిని):** మేడ్చల్లోని మల్లారెడ్డి ఇంబందినీరింగ్ కాలేజీ లో శనివారం "మొదటి ప్రయత్నంలో సివిల్ సర్వీస్ పరీక్షను క్లియర్ చేయడం ఎలా" అనే అంశంపై సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుని హైదరాబాద్లోని 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ జిక్ మీడియా గ్రూప్ సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో 21 సెంచరీ ఐఏఎస్ అకా డమీ చైర్మెన్ పి. కృష్ణప్రదీప్ విద్యార్థులకు కీలకమైన మార్గదర్శకాన్ని అందించారు. అనేక ముఖ్య వక్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో బ్యూరోక్రాట్స్ కీలక పాత్ర పోషిస్తారని, ప్రధాని కూడా తన ప్రణాళికల అమలులో ఐఏఎస్ అధికారుల సూచనలు తీసుకుంటా రని చెప్పారు. సివిల్ సర్వీస్ పరీక్ష విజయానికి అసా ధారణ ప్రతిభ అవసరం లేదని తెలిపారు. "సాధారణ విద్యార్థులు కూడా సరైన కృషితో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. అనంతరం అకాడమీ చీఫ్ మెంటార్ డా భవాని శంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణ సమయాన్ని అనవసరంగా వ్యర్థం చేయ కుండా సరిగ్గా వినియోగిం చుకోవాలని, యుపీఎస్సీ సిల బస్స పూర్తి అవగాహన కలిగి ఉండాలని అభ్యర్థులకు సూచించారు. అనంతరం మల్లా రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా. రామస్వామి రెడ్డి, యుపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్ష గురించి వివరిస్తూ ఈ పరీక్ష ద్వారా ఐఎఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సహా 24 విభాగాల సేవలకు ప్రభుత్వం అవ కాశం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ స్వామి రెడ్డి, పి. కృష్ణప్రదీప్, డాక్టర్ భవాని శంకర్, గిరి ప్రకాష్ ఆకాడమీ నిపుణులు రూపొందించిన ప్రత్యేక స్టడీ మెటీరియల్ని విడుదల చేశారు..

## జర్నలిస్టుల హక్కుల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తుంది



**నేరేడ్మెట్,నవంబర్16(నేటి దర్శిని):** జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, భద్రత, ఆత్మగౌ "వం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) పనిచేస్తుందని, అడుక్కుంటే హక్కులు రావని, పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకో గలమని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సలీమ అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం స్థాయి మొదటి సమావేశం శనివారం మల్కాజిగిరి సర్కిల్ సీనియర్ జర్నలిస్ట్ సబ్బ రాజేందర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథులుగా సలీమ, జాతీయ కౌన్సిల్ సభ్యులు పద్మారెడ్డి, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, పటేల్ నర్సింహా, యావరపు రవి, కుత్బుల్లాపూర్ టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గడ్డమీది అశోక్న హాజరయ్యా రు. ఈ సందర్భంగా సలీమ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి నియోజకవ ర్గం పరిధి జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, సమస్యల పై స్థానిక నాయకులు మాట్లాడారు.